లక్ష్మీనారాయణకు అవార్డు అందజేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు

లక్ష్మీనారాయణకు ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు

గీసుగొండ, జనవరి 20: మండలకేంద్రానికి చెందిన బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణకు రోటరీ క్లబ్ వరంగల్ వారు సోమవారం ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేశారు. లక్ష్మీనారాయణ మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా వరంగల్ లోని రోటరీ క్లబ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కురువెల్లి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు సుధాకర్, వైద్యనాథ్, కుమారస్వామి, సురేశ్, రవీందర్, ఉపాధ్యాయుడు రామ్మూర్తి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గీసుగొండ, జనవరి 20: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం శివారులోని సురేశ్ పౌల్ట్రీ ఫాంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని సోమవారం సాయంత్రం పట్టుకున్నట్లు సీఐ మహేందర్ తెలిపారు. పౌల్ట్రీ యజమాని బైరబోయిన సురేశ్ లబ్ధిదారుల నుంచి బియ్యం సేకరించి కోళ్ల దాణాకు ఉపయోగిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేసి రూ. 5625 విలువైన 2.25 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. కోళ్ల ఫాంలో పని చేస్తున్న హరిచంద్రపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

వరంగల్‌చౌరస్తా, జనవరి 20: ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన 36వ డివిజన్‌లో జరిగింది. చింతల్ ఆర్ఎస్‌నగర్‌లో నివాసముంటున్న దాసరి శ్రీనివాస్(54) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో మనస్తాపం చెందిన అతడు సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు.

నేడు ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ ఎంపికలు

కాశీబుగ్గ, జనవరి 20: వరంగల్ ఓసిటీ స్టేడియంలో మంగళవారం ఆలిండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో సత్యవాణి తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో 14 రకాల క్రీడాంశాల్లో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఉదయం 10 గంటలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు తమ వెంట ఉద్యోగ, ఆధార్ గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555

NTW-326584

WANTED

★MEDICAL SHOP STAFF (Exp.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB Technicians (Exp.), OT-Technicians (Exp.) Required for Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. Cont: Time 12 to 2 PM.

NTW-467

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలి

- పథకాల అమల్లో పక్షపాతం చూపితే నిరసన తెలపాలి
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 400 రోజులు గడిచినా నిధులు శూన్యం
- తాను తెచ్చిన నిధులతో నర్సంపేట అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


నర్సంపేట: సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 20: సంక్షేమ పథకాల అమలుపై పక్షపాతం వహిస్తే వార్డు, గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై నిరసన కార్యక్రమాలను దశల వారీగా చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని విమర్శించారు. నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రజల అభిప్రాయంతో జరగలేదని గుర్తు చేశారు. బలవంతంగా గ్రామాలను విలీనం చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులుగా విడిపోయి సామాన్యులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న కాంగ్రెస్ నాయకులే కాపాడాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 400 రోజులు గడిచినా నర్సంపేట మున్సిపాలిటీకి నిధులు రాకపోవడం బాధాకరమన్నారు. గృహలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ మంజూరు చేసిన ఇండ్లకు కోర్టు అర్హులుగా తేల్చితే వారిని కూడా లబ్ధిదారులుగా గుర్తించాలని కోరారు. మున్సిపాలిటీలో తాను తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో ఆ పనులే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దొంతి ఒక్కరోజు కూడా సీఎం రేవంత్‌రెడ్డి వద్ద నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడలేదని ఎద్దేవా చేశారు.

సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్, నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, ఈర్ల నర్సింహరాములు, కౌన్సిలర్లు దేవోజు తిరుమల, నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, రాయిడి రవీందర్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, బండి రమేశ్, పుల్లూరి స్వామి, రుద్ర ఓంప్రకాశ్, నాగిశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని సర్వాపురంలో బీఆర్ఎస్ చెన్నారావుపేట మండల కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది పాల్గొని మాట్లాడారు. అంతేకాకుండా బీఆర్టీయూ అనుబంధ సంస్థ నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్ భార్య స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ నేతలతో కలిసి బాధిత కుటుంబాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వడుప్సా నాయకులు

విద్యార్థుల భవిష్యత్ కోసం సాఫల్య-2025

కరీమాబాద్, జనవరి 20: జిల్లాలోని విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు మేధావులతో సాఫల్య-2025 కార్యక్రమాన్ని బుధవారం ఉర్సు బైపాస్ రోడ్డులోని నాని గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రటరీ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం నాని గార్డెన్‌లో ఖిలావరంగల్ జోన్ అధ్యక్షుడు ముక్కెర రవీందర్ కరపత్రాలు ఆవిష్కరించారు. వడుప్సా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయి రిసోర్స్‌పర్సన్ల ద్వారా జిల్లాస్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఆడెపు శ్యామ్, మడిపెల్లి రాజు, కోడం శ్రీధర్, బిల్ల రవి, జ్ఞానేశ్వర్‌సింగ్, శంకర్, ఆడెపు వెంకటేశ్వర్లు, కూచన క్రాంతి, దాసి సతీశ్‌మూర్తి, గోపు ప్రవీణ్‌కుమార్, వేల్పుగొండ శ్రీనివాస్, కూరపాటి మోహన్, కూసూరి శ్రీనివాస్, వడిచర్ల ప్రసాద్, కూచన శ్రీను పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ సుధారాణి

మహిళా కార్పొరేటర్ల క్రీడలు ప్రారంభం

వరంగల్, జనవరి 20: కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా సాగుతున్నాయి. సోమవారం బల్దియా ఇండోర్ స్టేడియంలో మహిళా కార్పొరేటర్ల క్రీడాపోటీలను మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ప్రారంభించారు. కార్పొరేటర్లతోపాటు ఉద్యోగులు, జర్నలిస్టులు, కాంట్రాక్టర్లకు పోటీలు నిర్వహిస్తున్నామని మేయర్ అన్నారు. వారు బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్ క్రీడలు ఆడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణకుమారి, షిభారాణి, పల్లం పద్మ, గుండు చందన, గుజ్జుల వసంత, రాధికారెడ్డి, తేజస్వీ, విజయశ్రీ రజాలీ, జక్కుల రజిత, దివ్వా రాణి, జలగం అనిత, మానస, ఇమ్మడి లోహిత, టీపీవోలు రజిత, రోజా రెడ్డి, సుమన పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

విధిగా హెల్మెట్ ధరించాలి: ఈస్ట్‌జోన్ డీసీపీ

ఖిలావరంగల్, జనవరి 20: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ కోరారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వరంగల్ ఆర్టీఏ ఆధ్వర్యంలో నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 4వ బెటాలియన్ సిబ్బందితోపాటు మామునూరు, మిల్స్‌కాలనీ పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ర్యాలీని డీసీపీ రవీందర్, సీనియర్ ఎంవీఐ జయపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం హెల్మెట్ ఉపయోగాన్ని తెలియజేసే స్టిక్కర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ ఎంటీవో కృష్ణ, ఆర్ఐ రాజ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై యాదగిరి, రవాణా, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

నల్లబెల్లి, జనవరి 20: ప్రతి ఉపాధిహామీ కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, జిల్లా సమితి సభ్యుడు మియాపురం గోవర్ధన్, మాజీ సర్పంచ్ చీకటి ప్రకాశ్, సాంబయ్య, బూస కుమారస్వామి పాల్గొన్నారు.

జీడబ్ల్యూఎంసీ పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

వరంగల్‌చౌరస్తా, జనవరి 20: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోవిందరాజస్వామి ఆలయ అనువంశీయ అర్చకుడు వరయోగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, ఇంతేజార్‌గంజ్ సీఐ షుకుర్ హాజరై 40 మంది కార్మికులకు దుస్తులు అందించారు.

తెలంగాణ చరిత్రపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

పోచమ్మమైదాన్, జనవరి 20: అజాది అమృత్ మహోత్సవాల్లో భాగంగా న్యూఢిల్లీలో జరుగుతున్న ఎన్ఈపీ 2020 ఇన్ సర్వీస్ ట్రైనింగ్‌లో తెలంగాణ నుంచి పాల్గొన్న ఉపాధ్యాయులు తెలంగాణ చరిత్ర, తెలంగాణలోని ఆలయాలపై సోమవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 116 మంది ఉపాధ్యాయులకు సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్‌లో ఈ 8 నుంచి 28 వరకు 20 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ నుంచి 10 మంది ఉపాధ్యాయులు వివిధ జిల్లాల నుంచి పాల్గొనగా, వరంగల్ జిల్లా నుంచి బొల్లికుంట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు చల్ల కృష్ణారెడ్డి హాజరై తెలంగాణ తీరును వివరించారు.

యువరైతు మృతి దురదృష్టకరం : పాలకుర్తి ఎమ్మెల్యే

రాయపర్తి, జనవరి 20: అవుసులకుంటతండాలో యువ రైతు ధరావత్ గోపీనాయక్(27) విద్యుదాఘాతంతో మృతి చెందడం దురదృష్టకరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె తండాకు చేరుకొని గోపీనాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అర్హులకు పథకాలు అందేలా కృషి చేయాలి

కలెక్టర్ సత్య శారద

రాయపర్తి/వర్ధన్నపేట/గీసుగొండ, జనవరి 20: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. సోమవారం ఆమె రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామంలో పీఆర్ ఏఈ తాళ్ల శ్రీప్రియ సారథ్యంలో అధికారులు చేపట్టిన సర్వేను జడ్పీ సీఈవో గూడూరు రాంరెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఏ నాగమణి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఎట్టి పరిస్థితిలో అర్హులకు అన్యాయం జరుగొద్దన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీవో కూచన ప్రకాశ్, ఏఈవో కావ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, కలెక్టర్ వర్ధన్నపేట రామోజీకుమ్మరి గూడెం తండాలో సర్వేను పరిశీలించారు. అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి సర్వే వివరాలు, పేదల అభిప్రాయాలు తెలుసుకున్నారు. పేదలు, ఇండ్లు లేని వారికి తొలి విడతలో సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ జాన్‌పాక గ్రామంలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.


రాయపర్తి: గన్నారంలో సర్వే బృందంతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

సభలు పటిష్ఠంగా నిర్వహించాలి

ఖిలావరంగల్: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి మంగళవారం నుంచి నిర్వహించనున్న వార్డు, గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆమె సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీవోలు, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలకు గ్రామసభల నిర్వహణపై సూచనలు చేశారు. దరఖాస్తుల స్వీకరణకు జీపీల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. వార్డు, గ్రామసభలు నిర్వహించే షెడ్యూల్‌పై ముందస్తుగా గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

ఖానాపురం/సంగెం/నల్లబెల్లి: ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం కొత్తూరు, రంగాపురంలో సర్వేను ఆమె పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, డీఆర్వో విజయలక్ష్మి సంగెం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో రేషన్‌కార్డుల వెరిఫికేషన్‌ను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, దస్తగిరిపల్లెలో ఏవో రజిత భూములను సర్వే చేశారు. ఇటుక బట్టీలు, గోదాములు, ప్రభుత్వ, గుట్టలు ఉన్న భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.

హెచ్ఎంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ఖిలావరంగల్: శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఖిలావరంగల్/నర్సంపేట/రాయపర్తి/చెన్నారావుపేట/సంగెం/గీసుగొండ, జనవరి 20: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం కంబాలపల్లి రాములుపై అయ్యప్ప ముసుగులో దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శివనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గత నెల 21న స్కూల్‌లోకి దౌర్జన్యంగా చొరబడి దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడంతో శోచనీయమన్నారు. అలాగే, నర్సంపేట పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. యూఎస్‌పీసీ ఉపాధ్యాయ సంఘం సారథ్యంలో రాయపర్తి మండలంలోని కొత్తూరు జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సంఘం ప్రతినిధులు బి.వెంకటేశ్వర్‌రావు, కె.రమేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఉపాధ్యాయులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. హెచ్ఎం రాములుపై దాడిని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఆంగోత్ భద్రయ్య ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలంలోని ఉపాధ్యాయులు ఖండించారు. సంగెం మండలంలోని మొండ్రాయి జడ్పీహెచ్ఎస్‌లో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాదరావు మాట్లాడుతూ దుండగులను శిక్షించాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నర్సంపేట, జనవరి 20: పట్టణంలోని 16వ వార్డులో పలు అభివృద్ధి పనులను సోమవారం కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ ప్రారంభించారు. టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు పద్మ తెలిపారు. కార్యక్రమంలో వార్డు వర్క్ ఇన్‌స్పెక్టర్ గుళ్లపల్లి కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు వేల్పుగొండ రాజు, నాగరాజు, ఇ.చైతన్య, శివాజీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రాయపర్తి, జనవరి 20: మండలకేంద్రానికి చెందిన వృద్ధురాలు పోలెపాక ఎల్లమ్మ సోమవారం మృతి చెందింది. మూగ, చెవిటి వాడైన ఆమె కుమారుడు కుమారస్వామి ఒంటరిగా మారాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. 5 వేలు అందించారు.

చక్రూతండాను జీపీగా మార్చాలి

రాయపర్తి, జనవరి 20: మైలారం జీపీ పరిధిలోని చక్రూతండాను గ్రామ పంచాయతీగా మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు లేఖను అందజేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీకాంత్‌కు లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బానోత్ నెహ్రూచంద్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బానోత్ సంతోష్‌నాయక్, గుగులోత్ దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

ఏవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

చెన్నారావుపేట, జనవరి 20: చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన లింగాపురంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఓరుగంటి రత్నాకర్(30) ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగుతుండడంతో కుటుంబ సభ్యులు మందిలించారు. మనస్తాపం చెందిన అతడు గత డిసెంబర్ 30న ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

ఇంట్లో అగ్ని ప్రమాదం

మట్టెవాడ, జనవరి 20: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మట్టెవాడ అగ్ని మాపక స్టేషన్ సమీపంలో వి.నరసింహరావు ఇంట్లో గ్యాస్ ద్వారా పిండి వంటకాలు చేస్తున్నారు. ఈ క్రమంలో పైపు నుంచి గ్యాస్ లీక్ కావడంతో వెంటనే మంటలు అంటుకున్నాయి. వెంటనే కుటుంబ సభులు అప్రమత్తమై అగ్నిమాపక శాఖ అధికారులకు ఫోన్ చేశారు. వారు వెంటనే వచ్చి మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నర్సంపేట, జనవరి 20: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన పట్టణ శివారు కాకతీయ నగర్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది. చెన్నారావుపేటకు చెందిన రాజ్‌కుమార్ బైక్‌పై నర్సంపేటకు బయల్దేరాడు. కాకతీయ నగర్ సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా మరో బైక్ ఢీకొట్టింది. దీంతో రాజ్‌కుమార్ కిందపడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధితుడిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కూరగాయల మార్కెట్‌లో దొంగల బెడద

కాశీబుగ్గ, జనవరి 20: వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో రోజురోజుకు దొంగల బెడద పెరిగిపోతున్నదని వ్యాపారులు, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంద రూపాయల కూరగాయల కొనుగోలు కోసం మార్కెట్‌కు వస్తే రూ. 10 వేల నుంచి లక్షల విలువ చేసే ఫోన్లు, ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఇంతేజార్‌గంజ్ పోలీసులకు వినియోగదారులు చాలాసార్లు ఫిర్యాదు చేశారు. అయినా దొంగతనాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాసూం అలీ స్కూల్ ఉపాధ్యాయుడికి శ్రేష్ఠ పురస్కారం

శ్రీధరాచార్యులుకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

పోచమ్మమైదాన్, జనవరి 20: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ మాసూం అలీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ ఠయ్యాల శ్రీధరాచార్యులుకు ఉపాధ్యాయ శ్రేష్ఠ జాతీయ పురస్కారం అందజేశారు. కరీంనగర్‌లో శ్రీఆర్వాణి సకల కళా వేదిక శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చే